సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 40 | గురువారం 05.11. 2026 | పేజీలు :4 | వెల: 2

'సదర్' తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

- సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాం
- రాష్ట్రంలో గొల్ల కులస్తులకు సముచిత స్థానం
- సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : సదర్ సమ్మేళనం యాదవులకే కాదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆత్మగౌరవ ప్రతీక అని..ఇది అద్భుతమైన కార్యక్రమమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో తాము కులగణన చేసి చూపించామని, తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా కులగణన నిర్వహించామన్నారు.

మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవస రం ఉందని, ఇందుకు యాదవుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. యాదవుల సహకారంతోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలన్న ఆలోచన చేయలేదని, గొల్ల కులస్తులు కోరగానే రాష్ట్ర పండుగగా ప్రకటించామని, సదర్ సమ్మేళనం నిర్వహణకు రూ.5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వంలో గొల్ల కులస్తులకు సముచిత స్థానం కల్పించామని రేవంత్‌రెడ్డి అన్నారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించామని వివరించారు. యాదగిరిగుట్ట గోశాలలో గోసంరక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో యాదవుల వాటా వారికి దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు. బిహార్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి, నేరగాళ్ల రాజ్యంగా మారిందని ఆర్జేడీ చీఫ్, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ విమర్శించారు. నగరంలో తమకు లభించిన అపూర్వ స్వాగతం మనసుకు తాకాయని, ఇంకా చారిత్రక సంప్రదాయం కొనసాగడం ఎంతో ప్రశంసనీయమన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి అందరివాడని, అన్ని కులాలను అధ్యయనం చేసి, అందరికీ అన్ని రంగాల్లో లబ్ధి చేకూర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. ఆయన రేవంత్‌రెడ్డి కాదని, రేవంత్ యాదవ్ అని, సందర్భాన్ని బట్టి రేవంత్ యాదవ్, ముదిరాజ్, గౌడ్ అని అన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, కె. రఘువీర్ రెడ్డి, అఖిలేష్ యాదవ్ సోదరుడు, మాజీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, మాపీ ఎంపీ కేవీపీ రామచందర్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫారాలపై విద్యార్థులు ఏమంటున్నారు?

వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫారాలపై వారినుంచి అభిప్రాయాలు సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంతో పోలిస్తే.. ఈసారి ఎంతో నాణ్యమైన యూనిఫారాలు, ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లతో అందజేశామని తెలిపారు. ఆయా రంగులు, డిజైన్లపై విద్యార్థుల అభిప్రాయాలు సేకరి ంచాలని, తద్వారా భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యా ర్థులు కోరుకునే రంగులు, డిజైన్లకు ప్రాధాన్యం ఇవ్వవ చ్చని అన్నారు. విద్యార్థులకు యూనిఫారాలు, కిట్ల పంపిణీపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. యూనిఫారాల తోపాటు టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, కార్పెట్లు, స్కూల్ బ్యాగుల పంపిణీ దాదాపు పూర్తయిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఒకటి రెండు సంస్థల పరిధిలో కొన్ని వస్తువుల పంపిణీ 95 శాతం వరకు పూర్తయిందని చెప్పారు. అయితే ఆ వస్తువుల పంపిణీని కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాదికి విద్యార్థులకు అంద జేసే యూనిఫారాలు, ఇతర సామగ్రికి సంబంధించి విధి విధానాలను (ఎస్‌వోపీ) రూపొందించాలని సూచించారు. పాఠశాలలు తెరిచిన రోజునే మొత్తం వస్తువులు అందేలా ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలన్నారు

సాంకేతికతతో ప్రగతికి పరుగులు

గ్లోబల్ టెక్ హబ్‌గా తెలంగాణ

డీప్‌టెక్‌తో డిజిటల్ విప్లవం

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

ఆవిష్కరణలకు అడ్డాగా తెలంగాణ

పరిశోధనల నుంచి పారిశ్రామిక ప్రగతికి

డీప్‌టెక్‌తో యువతకు ఉపాధి బాటలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యా నించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించా రు. బుధవారం బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో ఫిక్కీ ఏ100 వేడుకలు, తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరై, మాట్లాడా రు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని మార్గనిర్దేశం మిగతా 2లో..

ప్రతి అంగుళం భూమి సర్వే

పక్కాగా భూ సర్వే

రైతుల సమక్షంలోనే సమగ్ర భూ సర్వే.. భూ వివాదాలకు చెక్

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సూర్యోదయ వార్త రాష్ట్రంలో ప్రధానంగా రైతుల ప్రయోజనాల కోసమే భూముల లీసర్వే చేపడుతున్నామని, రైతుల భూ సమస్యల పరిష్కారానికే వారి సమక్షంలోనే రీసర్వే జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమా చార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వే జరిగే గ్రామాల్లో ప్రతిరోజు తహశీల్దార్లు పర్యటించాలని , ఆర్డీవో, అదనపు కలెక్టర్లు, కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించడమేగాక కనీసం వారానికోరోజు రీసర్వే జరిగే గ్రామాలకు వెళ్లాలని స్పష్టం మిగతా 2లో..



విద్యార్థులకు రోబోటిక్స్ పై అవగాహన..

ఏటూరు నాగారం. నవంబర్ 04

(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి. నూతన ఆవిష్కరణలపై ఆసక్తి కలిగించే లక్ష్యంతో సోహం అకాడమీ రోబోటిక్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రోబోటిక్స్. వినియోగం. పనితీరు. ఆధునిక సాంకేతికపై వివరించారు. ఆర్టిఫిషియల్. ఇంటిలిజెన్స్ . రోబోటిక్స్ ను. పెరుగుతున్న ప్రాధాన్యతను వివరిస్తూ పుస్తక జ్ఞాపకం తో పాట ప్రాక్టికల్ నాలెడ్జ్ ను అలవర్చుకోవాలని సూచించారు..

వృత్తి నిబద్ధతే జర్నలిజానికి పునాది

వృత్తి విలువలే జర్నలిజానికి బలం

నిజమైన జర్నలిస్టులకు సంఘం అండ

జర్నలిజం దారి తప్పుతోందా?

నకిలీ జర్నలిస్టుల ఆటలకు చెక్ పెట్టాలి!

ఆత్మపరిశీలన చేసుకోవాలి!

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ సూర్యోదయ వార్త

జర్నలిజం వృత్తిలో మనం దారి తప్పుతు న్నామా అని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 66 మంది అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 100 మంది కార్యవర్గ సభ్యులతో అతిపెద్ద సంఘంగా ఉ న్న మన యూనియన్ ప్రతి జర్నలిస్టు సమస్యను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్క రించే దిశగా పనిచేయాలని సూచించారు. కింది స్థాయి వరకు ప్రతి సమస్యపై స్థానిక నాయకత్వం బాధ్యత తీసుకోవడమే నిజ మైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా ఆర్ సి పురంలో బుధవారం యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జర్నలిస్టులకు గతంలో మిగతా 2లో..

పరిశ్రమలు పెరిగితేనే యువతకు ఉపాధి

భగవంత్ మాన్‌పై రాహుల్ విమర్శలు

మద్యం సేవించే సీఎం డ్రగ్స్‌పై పోరాడలేరు

పంజాబ్ పాలన కేజ్రీవాల్ అమిత్ షా చేతుల్లో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



సంగ్రూర్, నవంబర్ 04: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. ఆయనకు మద్యపానం సేవించే అలవాటు ఉందని, అలాంటి వ్యక్తి రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్యను ఎలా పరిష్కరించ గలరని ప్రశ్నించారు. సంగ్రూర్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఇన్సాఫ్ ర్యాలీ'లో పాల్గొన్న రాహుల్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. గతంలో తాను, భగవంత్ మాన్ లోక్‌సభ సభ్యులుగా ఉన్నప్పటి సంఘటనను రాహుల్ గుర్తు చేసు కున్నారు. "ఉదయం 11 గంటలకే మిగతా 2లో..

సీఈసీపై అవినీతి ఆరోపణలు

విచారణకు కేరళం ఓకే!

రూ.2 కోట్ల లంచం ఆరోపణ.. సీఈసీపై విజిలెన్స్ దర్యాప్తు

2006 నాటి ఆరోపణలు ఇప్పుడు విజిలెన్స్ విచారణ

రూ.2 కోట్లు డిమాండ్ చేశారని కాంట్రాక్టర్ సాజన్ ఫిర్యాదు

ముఖ్యమంత్రి సతీశన్‌తో చర్చించినట్లు హోంమంత్రి వెల్లడి



హైదరాబాద్ సూర్యోదయ వార్త కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో కేరళం ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు అనుమతించింది. 2006లో కేరళం ప్రజాపనుల శాఖ (పీడబ్ల్యూడీ) కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రభుత్వ కాంట్రాక్టు బిల్లులు క్లియర్ చేసేందుకు రూ.2 కోట్లు మిగతా 2లో..

ఎర్రవల్లికి ఎందుకు..? మియాపూర్‌లోనే కట్టించు!



మియాపూర్‌లో అమరవీరులకు ఇళ్లు కట్టించు!

ప్రేముంటే మియాపూర్‌లో స్థలాలివ్వు!

550 ఎకరాలు అమ్మొద్దు ప్రజలకు పంచు!

గులాబీ గూటికి దామోదర్ రెడ్డి

మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ సూర్యోదయ వార్త శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి మిగతా 2లో..

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి ఆసరా

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం

ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి

మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు

ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి



భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ సూర్యోదయ వార్త ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి మిగతా 2లో..

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

సైబర్ నేరాలు,ఆన్‌లైన్ షాపింగ్‌పై అవగాహనా..

రాజుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో

విద్యార్థులకు నూతన ఎస్సై మధుకర్ సూచన.



సూర్యోదయ వార్త ప్రతినిధి,మంగపేట, నవంబర్ 04

ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మధుకర్ తనదైన శైలిలో దూసుకుపోతు పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు,ఆన్‌లైన్ షాపింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరాలతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.తెలియని యాప్‌ల వినియోగం, ఓటీపీ మోసాలు, గుర్తుతెలియని లింక్‌లపై క్లిక్ చేయడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత లక్ష్య సాధనకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

పంచాయతీరాజ్. శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి -సీతక్క.





ములుగు. నవంబర్ 04 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతకు అందిస్తున్న శిక్షణా తరగతులను రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మంత్రి నేరుగా మాట్లాడి, వారి చదువు, శిక్షణా విధానం, వసతి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శిక్షణార్థులతో కలిసి సాధారణంగా భోజన క్యూ లైన్‌లో నిలబడి భోజనంలి చేశారు. అభ్యర్థులతో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని, ఎక్కువ మంది అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించి పోలీస్ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అభ్యర్థుల విజయానికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ , డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , డీఎస్పీ రవీందర్ , ఆర్.ఐ, సీఐ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

పక్కతి ఒడిలో పడవ ప్రయాణం.. పక్షుల సందడి..!

సాయంత్రం వేళ సమ్మక్క బ్యారేజీ వద్ద అరుదైన దృశ్యం....



కన్నాయిగూడెం. నవంబర్ 04 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క బ్యారేజీపై సాయంత్రం వేళ కనువిందు చేస్తున్నాయి. అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలు జలాశయంపై పరుచుకోవడంతో నీరు బంగారు వర్ణంతో మెరిసిపోతుంది. ఆకాశంలో ఎగురుతున్న పక్షులు. నీటిపై సాగుతున్న మత్స్యకారుల పడవ సూపర్ లను ఆకట్టుకుంటున్నాయి. చేపల వేటకు వెళ్తున్న జాలర్ల దృశ్యాలు పక్కతి అందాలకు వన్నె తెస్తున్నాయి. అటు పక్షుల కిలకిల రాగాలు. ఇటు అలల సవ్వడితో ఆ ప్రాంతమంతా ప్రశాంతంగా మారింది..

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ..

- **మృతుని కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ.**
- **కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు --సయ్యద్ హుస్సేన్..**

మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 04(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం –పొదుమూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు మసకపెల్లి నరేష్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి మృతుని భార్య వరలక్ష్మి,పిల్లలను



పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,మంత్రి సీతక్క నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ,అవసరమైన సమయంలో వారికి అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంగపేట ఎస్టి సెల్ అధ్యక్షులు చాదా మల్లయ్య, ఎస్సీ సెల్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బేత నరసింహారావు, చాదా శేఖర్ మండల పార్టీ సీనియర్ నాయకులు. కొలగట్ల నరేష్ రెడ్డి, బచ్చలకూరి ప్రసాద్, తోట తిరుపతి, దగ్గరి రమేష్, డాక్టర్ శ్రీనివాస్, కోల వెంకటేశ్వర్లు. కర్రి రాజు తదితరులు పాల్గొన్నారు..

పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై లక్ష్యాన్ని సాధించాలి

- **నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి:**
- **ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్.**
- **వై టి సి ఏటూరునాగారంలో పీఓ ఆకస్మిక తనిఖీ..**
- **పోలీస్ కానిస్టేబుల్స్ , ఎస్సై అభ్యర్థులతో ముఖాముఖి.. వృత్తి నైపుణ్య శిక్షణ తరగతుల పరిశీలన..**

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 04 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం: గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ సూచించారు.ఐటీడీఏ పీఓ ఏటూరునాగారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో కొనసాగుతున్న వివిధ నైపుణ్య శిక్షణ కోర్సులు, పోటీ పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.

నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలు..

– వైటీసీ లో టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ తదితర వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సుల్లో పాల్గొంటున్న అభ్యర్థులతో పీఓ నేరుగా మాట్లాడారు. శిక్షణలో నేర్చుకుంటున్న అంశాలు, బోధనా విధానం, ప్రాక్టికల్ శిక్షణ, శిక్షణ అనంతరం లభించే ఉపాధి అవకాశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు స్వయంగా





తయారు చేస్తున్న పనులను పరిశీలించి, వారి నైపుణ్యాలను అభినందించారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, శిక్షణను కేవలం సర్టిఫికెట్ పొందే కార్యక్రమంగా కాకుండా, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఒక అవకాశంగా భావించాలని సూచించారు. నేర్చుకున్న నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే దిశగా ఆలోచించాలని ప్రోత్సహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి మంచి అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ , ఎస్సై అభ్యర్థులకు పీఓ దిశానిర్దేశం..

అనంతరం పోలీస్ కానిస్టేబుల్ (పీసీ), సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో పీఓ ముఖాముఖి సమావేశమయ్యారు. పోటీ పరీక్షల సిలబస్, పరీక్షా విధానం, ప్రశ్నపత్రం సరళి, మార్కుల విభజన తదితర అంశాలపై చర్చించారు. అభ్యర్థుల ప్రిపరేషన్ స్థాయిని తెలుసుకుని, వారి సందేహాలను నివృత్తి చేశారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ముందస్తు ప్రణాళిక, సమయపాలన, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని పీఓ పేర్కొన్నారు. రోజువారీ అధ్యయన ప్రణాళిక రూపొందించుకుని, ప్రతి అంశాన్ని క్రమపద్ధతిలో అభ్యసించాలని, గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయాలని సూచించారు. పరీక్షల పట్ల ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం గిరిజన యువతకు అందిస్తున్న ఉచిత శిక్షణ, అవసరమైన వసతులు, మార్గదర్శకత్వం వంటి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో కృషి చేయాలని ప్రోత్సహించారు.యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడేలా చేయడమే ఇటువంటి శిక్షణా కేంద్రాల ప్రధాన ఉద్దేశమని పీఓ పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, అభ్యర్థులకు మెరుగైన మార్గదర్శకత్వం అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు...

అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- **ఎంపీడీఓ ప్రవీణ్ కు వినతిపత్రం అందించిన ఏఎన్ఎస్ నాయకులు**
- **ఎల్‌టీఆర్ కేసులు ఉన్న నిర్మాణాల నుండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులు..**

వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా. నవంబర్ 04(సూర్యోదయ వార్త.)

ఎల్ టి ఆర్ చట్టం అమల్లో వెంకటాపురం మండల కేంద్రంలో ఎటువంటి చట్టపరమైన నిబంధనలు పాటించడం లేదు. గ్రామపంచాయతీ అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి నిలుపుదల చేయాలనీ ఎంపీడీఓ ప్రవీణ్ కు ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు కుంజ మహేష్, వాసం నారాయణ, కంతి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం ఇచ్చారు. వలస గిరిజనేతరులు స్థానిక గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి గతంలో చేసిన, ప్రస్తుతం చేస్తున్న నిర్మాణాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



వినతిపత్రం లో పేర్కొన్నట్టు జిల్లా కన్వీనర్ కుంజ మహేష్,ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ తెలిపారు. గతంలో ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అక్రమ నిర్మాణాల పైన 63 ఎల్ టి ఆర్ కేసులు ఫైల్ చేసినట్టు వారు ఎంపీడీఓ కు తెలిపారు. ఇప్పుడు ఎల్ ఆర్ కేసులు ఉన్న నిర్మాణాల నుండి పంచాయతీ అధికారులు ఇంటి పన్నులు, కమర్షియల్ పన్నులు కట్టిస్తున్నారని ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు కోర్టు దిక్కరణకు పాల్పడుతున్నట్టు వినతిపత్రం లో పేర్కొన్నట్టు వారు వివరించారు. రాజ్యాంగ బద్దమైన ఎల్ టి ఆర్ చట్టాలను అధికారులు ఉల్లంఘించడం సరికాద న్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తూ ఉంటే పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. విధుల నిర్వహణలో పంచాయతీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఎంపీడీఓ కు తెలియజేసారు. పంచాయతీ అధికారులు ఎక్కడ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. పెసా గ్రామసభలు పెట్టడంలో పంచాయతీ అధికారులు అలసత్వం వహిస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టే ముందు పెసా గ్రామసభలు పెట్టడం తప్పనిసరి అన్నారు. పెసా గ్రామసభలు పెట్టని గ్రామపంచాయతీ ల పై కోర్టు లో కేసువేయనున్నట్టు వారు తెలిపారు.. కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కంతి శంకర్ పాల్గొన్నారు.

అంకితభావంతో ప్రభుత్వ సేవలందించిన పెనక సమ్మయ్య సేవలు అభినందనీయం

- **ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో**
- **40 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ.**
- **ఘనంగా సత్కరించిన ఐటీడీఏ పీఓ, అధికారులు.**

ఏటూరునాగారం. నవంబర్ 04- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఏ టూరునాగారం: ఐటీడీఏలో సుదీర్ఘకాలం అంకిత భావంతో, నిబద్ధతతో సేవలందించిన పెనక సమ్మయ్య అక్టోబర్ 31, 2026న ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఆయనను ఘనంగా సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. పెనక సమ్మయ్య 1986 సంవత్సరంలో ఐటీడీఏలో రోజువారీ వేతన ఉద్యోగిగా ఆఫీస్ సబార్డినేట్ (ఓూా) హోదాలో తన సేవలను ప్రారంభించారు. అనంతరం 1993 సంవత్సరంలో ఆయన సేవలను క్రమబద్ధీకరించి శాశ్వత ఉద్యోగిగా నియమించారు. అప్పటి నుంచి పదవీ విరమణ వరకు సుమారు నాలుగు దశాబ్దాల పాటు శాఖకు సేవలందించారు. తన ప్రాథమిక హోదా ఆఫీస్ సబార్డినేట్ అయినప్పటికీ, అవసరాల మేరకు డ్రైవర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తూ





శాఖకు విశేష సేవలు అందించారు.ఈ సందర్భంగా పీఓ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, పెనక సమ్మయ్య సుదీర్ఘకాలం పాటు అత్యంత నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతలను ఎల్లప్పుడూ నిబద్ధతతో నిర్వర్తిస్తూ, శాఖ అవసరాలకు అనుగుణంగా వివిధ విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగంలో పదవులు, హోదాలకంటే విధుల పట్ల చూపే అంకితభావం, సేవా దృక్పథం ఎంతో ముఖ్యమని, సమ్మయ్య తన సుదీర్ఘ సేవా ప్రస్థానంలో దీనిని ఆచరణలో చూపించారని ప్రశంసించారు. ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా ప్రశంసనీయమైన సేవా రికార్డుతో పదవీ విరమణ పొందడం ఆయన వృత్తిపరమైన నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు .సంస్థలో దీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగుల అనుభవం, సేవలు శాఖకు విలువైనవని, వారి కృషిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పీఓ తెలిపారు. పదవీ విరమణ అనంతరం సమ్మయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సంతోషంగా ప్రశాంత జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పెనక సమ్మయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు..

గ్రామాభివృద్ధికి మరో ముందడుగు..

- 10 ఇంకుడు గుంతల మంజూరు!.
- గుమ్మడిదొడ్డి సర్పంచ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో భూగర్భ జలాల పెంపునకు చర్యలు





వాజేడు, నవంబర్ 4 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామంలో బుధవారం ఇళ్ల పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి మొత్తం 10 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి.గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ బోదే బోయిన భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి చర్యలు చేపట్టారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం, భూగర్భ జలాల మట్టాన్ని పెంచడం, భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా చూడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇంకుడు గుంతల నిర్మాణానికి సహకరిస్తున్న సర్పంచ్ భరత్ కుమార్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు..

చెకుముకి సైన్స్ సంబరాలు -2026 పోస్టర్ ఆవిష్కరణ..



ములుగు. నవంబర్ 04- **(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)**

– జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ ను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క మరియు కలెక్టర్ గారిచే ఆవిష్కరించబడింది.. ఈ సందర్భంగా మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచి,శాస్త్రీయ వైఖరులను పెంపొందించాలని ఎస్ ఎస్ సి లొ ప్రథమ స్థానము మళ్లీ సాధించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు సీతక్క ము లుగు జిల్లా కలెక్టర్, బోర్క డే హేమంత్ సహదేవరావు.ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి., గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ డిఇఓ సిద్ధార్థ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ,ఉల్లాస కోఆర్డినేటర్ పేర్ల కృష్ణ బాబు , సెక్టోరియాల్ అధికారులు రజిత శ్రీనివాస్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మల్లయ్య.,ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్., అన్ని మండలాల ఎంఈఓ లు అన్ని ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

మృతుల కుటుంబాల ను పరామర్శించిన బడే నాగజ్యోతి..



- సూర్యోదయ వార్త ప్రతినిధి,మంగపేట, నవంబర్ 04

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు మొట్లగూడెం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ తమ్ముడు కుడుముల శ్రీనివాస్ మృతి చెందగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మృతుని స్వగృహానికి వెళ్లి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బోర్ నర్సాపూర్ చెందిన సీనియర్ నాయకులు రావుల రమేష్ తండ్రి రావుల రామయ్య (110) మృతి చెందగా వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళర్పించి కుటుంబ సభ్యులను నాగ జ్యోతి ఓదార్చా రు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీష్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,సోసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు తోలెం నర్సింహా రావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్,రావుల రమణ,మైనార్టీ సీనియర్ నాయకులు భూట్టో,ఎస్టీ సెల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్,కోరం నర్సింహులు,యూత్ నాయకులు గౌని రమేష్,నాగ,బొడ మహేష్,సాధనపల్లి రవి,అరవింద్,సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో నిత్య స్ఫూర్తి ఉపాధ్యాయులే..

- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి..
- పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలి.
- చదువుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించాలి.
- మారుమూల విద్యార్థులను అగ్రభాగాన నిలిపిన ఘనత ఉపాధ్యాయులదే.
- విద్యుతోపాటు అన్ని రంగాల్లో ములుగును ముందుంచేలా కృషి చేయాలి.
- విద్యా ఫలితాలలో ములుగు జిల్లా మరోసారి ప్రభంజనం సృష్టించాలి .
- అదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు పని చేయాలి..
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి -దనసరి అనసూయ సీతక్క





ములుగు. నవంబర్ 04 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులు నిత్య స్ఫూర్తిగా నిలుస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ ప్రపంచంలో రాణించేలా సిద్ధం చేయాలని కోరారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పాఠశాల విద్యాశాఖ– ఆధ్వర్యంలో పదో తరగతి వార్షిక పరీక్షలు--2027 విద్యార్థుల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ములుగు జిల్లా ఉత్తమ స్థానాలు సాధించిందని తెలిపారు. గిరిజన ప్రాంతం విద్యలో వెనుకబడి ఉంటుందనే భావనను మార్చి, జిల్లా విద్యార్థుల ప్రతిభను రాష్ట్రానికి చాటిచెప్పారని ప్రశంసించారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తీసుకున్న ప్రత్యేక చర్యలు మెరుగైన ఫలితాలకు దోహదపడ్డాయని అన్నారు. ఉపాధ్యాయుల కృషిని ఎప్పటికీ మర్చిపోమని, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఒక ఉపాధ్యాయుడి జీవితంలో వేలాది మంది విద్యార్థులు ఉంటారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు వెచ్చించే సమయం, శ్రమ వారి విజయాల్లో ప్రతిబింబిస్తాయని అన్నారు. విద్యార్థులకు ఇష్టమైన ఉపాధ్యాయులుగా మెలుగుతూ, ఆయా సబ్జెక్టులపై ఆసక్తిని పెంచాలని సూచించారు. మారుమూల ప్రాంతాల నుంచి ఎదిగినవారు తమలాంటి మరెన్నో తరాలు ముందుకు వచ్చేలా కృషి చేయాలని, సొంత ప్రాంతానికి సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోటీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు తగిన ప్రేరణ అందించాలని సూచించారు. సిలబస్‌ను పూర్తి చేసి, పునశ్చరణ, సాధన పరీక్షల ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించాలని తెలిపారు. ఏయే అంశాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో గుర్తించి, ప్రత్యేక సమయం కేటాయించి బోధించాలని సూచించారు. వసతిగృహాల్లోని విద్యార్థులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న తరుణంలో చదువుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల విద్యార్థుల్లో బిడియాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని నింపాలని సూచించారు.ములుగు జిల్లా విద్యుతోపాటు రహదారులు, పర్యాటకం, మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో సమృద్ధిగా ఉన్న అటవీ సంపద, సహజ వనరులు, సాంస్కృతిక వైభవాన్ని అభివృద్ధికి వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తమ పరిజ్ఞానం, అనుభవం, పరిశీలనల ఆధారంగా విద్యాభివృద్ధితోపాటు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే ఆలోచనలు, సూచనలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లా విద్యా ఫలితాల్లో వరుస విజయాలు సాధించడం ఉపాధ్యాయుల అంకితభావం, కృషికి నిదర్శనమని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఒకే మార్గదర్శకాలు అందినా, వాటిని సమర్థంగా అమలు చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఉపాధ్యాయుల దేనని అన్నారు. వరుస విజయాలు కష్టానికి ప్రతిఫలమేనని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో పనిచేసి మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు.ఉపాధ్యాయులు అందించే చిన్న ప్రోత్సాహం కూడా విద్యార్థి జీవితంలో గొప్ప మార్పుకు దారితీస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం చదువులో వెనుకబడిన విద్యార్థులు భవిష్యత్తులో విశేషంగా రాణించవచ్చని, వారిలో నమ్మకాన్ని పెంచి ముందుకు నడిపించాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయులు అందించే సహాయాన్ని విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారని, తాను ఈ స్థాయికి చేరుకోవడంలోనూ తన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉందని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థిని ఆదరణతో ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా చదువులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరింత అండగా నిలవాలని కోరారు.అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్ నాటికి సిలబస్‌ను పూర్తి చేసి, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని మంత్రికి వివరించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని బట్టి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, జిల్లాను మరోసారి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించేలా కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్, జీసీడీఓ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థుల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో..
- మేడారం బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ.
- యు డబ్ల్యూ హెచ్ఎంఎఫ్ఆర్ఎస్ పోర్టల్స్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం





తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 04 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

మేడారం: గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సంబంధించిన వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు.మేడారం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను పీఓ సందర్శించి, పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు సంబంధించిన రికార్డులు, యు డబ్ల్యూ హెచ్ఎం మరియు ఎఫ్ ఆర్ ఎస్ పోర్టల్స్‌లో నమోదు ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థుల వివరాల నమోదు, పోర్టల్ లాగిన్‌ల స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ వార్డెన్‌కు పీఓ ప్రత్యేక సూచనలు చేస్తూ, యు డబ్ల్యూ హెచ్ఎం. ఎఫ్ ఆర్ ఎస్ పోర్టల్స్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్, లాగిన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులందరి వివరాలు సమగ్రంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నమోదు సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు .విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి ప్రభుత్వ కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా పాఠశాల స్థాయిలోనే రికార్డులు, ఆన్‌లైన్ వివరాలు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించాలని స్పష్టం చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, పరిపాలనా ప్రక్రియలు కూడా సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పీఓ పేర్కొన్నారు...

ఆదివాసి రైతుల భూమిపై గిరిజనేతరుల దౌర్జన్యం..

- రెండెకరాల వరి పంటను ట్రాక్టర్‌తో దున్నిన గిరిజనేతరుడు..
- 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఆదివాసి గిరిజన భూములపై గిరిజనేతరులు దౌర్జన్యం..





వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 04(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలంలోని అరుగుంటపల్లి లో బుధవారం+ గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1 గల భూమి లో ఏ ఎన్ ఎస్ నాయకులు సందర్శించడం జరిగినది ఆదివాసి మహిళా రైతూ మడకం సుగుణ తన పొలంలో పంట వేసుకున్నారు ఒక వారంలో పంట చేతికి వస్తుంది అనుకునే లోపే పక్కనే తన పొలానికి అనుకోని వున్న కొప్పుల కృష్ణ వారి కుమారుడు కొప్పుల మహేష్ అనే గి రిజనేతరులు తన పొలాన్ని ట్రాక్టర్ తో రోటావేటర్ వేశారు అది చూసిన రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుంది అనుకునే లోపే బుగ్గిపాలు చేశారని కన్నీరు మున్నీరు అయి ఆదివాసి నాయకులకు తమగోడు చెప్పుకున్నారు అదివిన్న ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు అరుగుంటపల్లి + గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1 లో కి వెళ్లి సందర్శించడం జరిగినది వారు చెప్పింది యదార్థం మరి ఈ ప్రాంతంలో 1/70 చట్టం అమలు లో ఉన్నప్పటికీ గిరిజనేతరులు అమాయక ఆదివాసీలపై దౌర్జన్యం దమనకాండలు జరుగుతూనే ఉన్నవి మరి ఆదివాసీలకోరకు పనిచే యవలసిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు ఇక నుండి అయినా అధికారులు సొరవ తీసుకొని పంట చేసును నాశనం చేసిన గిరిజనేతరులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్,ఆదివాసి నవనిర్మాణ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శులు తల్లాడి ప్రసాద్ ,యలం అశోక్ , నాయకు కోరం.మనోజ్ కుమార్ ,పీర్ల రాజు ,తల్లాడి నానబాబు, రైతులు మడకం ప్రకాశ్, సుగుణ పాల్గొన్నారు..

మృతుల కుటుంబాల ను పరామర్శించిన బడే నాగజ్యోతి..

సూర్యోదయ వార్త ప్రతినిధి,మంగపేట, నవంబర్ 04



- ములుగు జిల్లా మంగపే

ట మండలం మల్లూరు మొట్లగూడెం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ తమ్ముడు కుడుముల శ్రీనివాస్ మృతి చెందగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మృతుని స్వగృహానికి వెళ్లి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.బోర్ నర్సాపూర్ చెందిన సీనియర్ నాయకులు రావుల రమేష్ తండ్రి రావుల రామయ్య (110) మృతి చెందగా వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళర్పించి కుటుంబ సభ్యులను నాగ జ్యోతి ఓదార్చా రు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీష్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,సోసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు తోలెం నర్సింహా రావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్,రావుల రమణ,మైనార్టీ సీనియర్ నాయకులు భూట్టో,ఎస్టీ సెల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్,కోరం నర్సింహులు,యూత్ నాయకులు గౌని రమేష్,నాగ,బొడ మహేష్,సాధనపల్లి రవి,అరవింద్,సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటా దోమల మందు పిచికారి..!

- **పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

- వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి. యోషిత..

వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 04



(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే జంగాలపల్లి లో బుధవారం ఇంటింటా దోమల మందు పిచికారి కార్యక్రమం చేపట్టారు. వైద్య అధికారి . యోషిత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని. దోమల నివారణకు ఇళ్లతోపాటు. ఆవులు. మేకల పాకల్లోనూ. మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. టం టం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్. బోధ బోయిన సరూప . సిబ్బంది పాల్గొన్నారు.

వాడబలిజలందరూ ఐక్యంగా ఉండాలి.

- **రాజకీయాల్లో రాణించాలి.**
- **సంఘ అభివృద్ధికి పాటుపడాలి.**
- **వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. గార ఆనంద్.**



- మంగపేట నవంబర్ 04- (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– ములుగు జిల్లా మంగపేట మండలంలో బుధవారం జరిగిన వాడ బలిజ సేవా సంఘం సమావేశానికి ముఖ్య అధితిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనందు మాట్లాడుతూ.... వాడ బలిజ కులస్తులందరూ ఐక్యమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు అలాగే సమాజంలో వెనుకబాటుగా ఉన్న వాడ బలిజలందరూ వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు.

మర్యాదపూర్వకంగా మంగపేట నూతన ఎస్సైని కలిసిన వాడ బలిజ నాయకులు..

– వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా మంగపేట నూతన ఎస్సై బి మధుకర్ ను కలవడం జరిగింది. అనంతరం వారిని శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షులు గౌరారపు రాంప్రసాద్ మండల కార్యదర్శి తోట తిరుపతి రాష్ట్ర సభ్యులు గార సాంబశివరావు ములుగు జిల్లా అధికార ప్రతినిధి కలాల రాంబాబు, జిల్లా సభ్యుడు పాణ్యం నరసింహారావు, పానం మదనయ్య, అన్నారపు శివ తదితరులు పాల్గొన్నారు..

అంగన్‌వాడీ పోస్టుల భర్తీ పారదర్శకంగా చేపడుతున్నాం..

- **ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాటలు నమ్మొద్దు...**
- **నాలుగు రోజులపాటు జరగనున్న ఇంటర్వ్యూలు.**
- **ఇంటర్వ్యూలను నిర్వహించిన కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**

ములుగు. నవంబర్ 04- (సూర్యోదయ వార్త ప్రతినిధి)

అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని స్పష్టం చేశారు.బుధవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ 3 నాటి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకుగాను 12,280 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా 5,02,697 మంది కూలీలు పనులకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఇంకా పనులు ప్రారంభించని పంచాయతీలపై దృష్టి సారించి, ఉపాధి కోరే కూలీలకు పనులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబ్‌కార్డుల జారీకి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించాలని, కూలీల హాజరు, పనిదినాల నమోదును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జలసిరి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 55,133 పనులు ప్రారంభించి, 14,121 పనులు పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. వ్యవసాయ కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల పూర్తిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. పశుగ్రాస సాగు, పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణానికి



కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆర్ డి ఓ కృష్ణవేణి, ఎస్ డి సి ప్రతాప్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత ఫైవ్ మెన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థుల అర్హతలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో దళారుల ప్రమేయానికి తావులేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించారు. జిల్లాలోని తాడ్వాయి, వెంకటాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 31 అంగన్‌వాడీ టీచర్, 104 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి నవంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలిరోజు తాడ్వాయి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ పోస్టుల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.నవంబర్ 5న వెంకటాపురం ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు, 6న తాడ్వాయి ప్రాజెక్టు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు, 7న వెంకటాపురం ప్రాజెక్టు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు..

ఉపాధి కల్పన.. జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిని నిరంతరం పరిశీలించాలి.**
- **పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్**

ములుగు. నవంబర్ 04- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్ సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిని నిరంతరం పరిశీలించాలని పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి పనులు, కూలీల హాజరు, జాబ్‌కార్డుల జారీ, మేట్ల శిక్షణ, జలసిరి పనులు, గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ 3 నాటి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకుగాను 12,280 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా



5,02,697 మంది కూలీలు పనులకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఇంకా పనులు ప్రారంభించని పంచాయతీలపై దృష్టి సారించి, ఉపాధి కోరే కూలీలకు పనులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబ్‌కార్డుల జారీకి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించాలని, కూలీల హాజరు, పనిదినాల నమోదును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జలసిరి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 55,133 పనులు ప్రారంభించి, 14,121 పనులు పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. వ్యవసాయ కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల పూర్తిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. పశుగ్రాస సాగు, పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణానికి



ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా సిద్ధం చేసేలా పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.ములుగు జిల్లాలో 171 గ్రామ పంచాయతీలకుగాను 162 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించామని, నవంబర్ 3న 7,465 మంది కూలీలు పనులకు హాజరయ్యారని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు కమిషనర్‌కు వివరించారు. పనులు ప్రారంభమైన పంచాయతీల్లో కూలీల సగటు హాజరు 46గా నమోదై, రాష్ట్ర సగటు 41 కంటే మెరుగ్గా ఉండటంపై కమిషనర్ జిల్లా అధికారులను అభినందించారు. జిల్లాలో ప్రారంభించిన వ్యవసాయ కుంటల పనులతోపాటు నవంబర్ 19 నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల్సిన 254 నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత

మంగపేట నూతన ఎస్సై మధుకర్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

- మంగపేట. ములుగు జిల్లా 04(సూర్యోదయ వార్త)

– మంగపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (మధుకర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మంగపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నూతన బాధ్యతలు చేపట్టిన మధుకర్ ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ,మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు.ప్రజలు,పోలీస్ శాఖ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,జిల్లా లీగల్ సెల్ చైర్మన్



బండ జగన్మోహన్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగేంద్రబాబు,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యురాలు పాయం అనిత,పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు,మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం,సింగిల్ విండో డైరెక్టర్ కొడం బాలకృష్ణ,జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి,కారుపోతుల నర్సయ్య,దామెర సారయ్య,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మండవ రామక్రిష్ణ,మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్ రావు,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రంగారి సురేష్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంపెల్లి వీరస్వామి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైప లాలయ్య,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్ల,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మండల నాయకులు సయ్యద్ హుస్సేన్,చిన్నపెల్లి రాంబాబు, పొట్రు సమ్మయ్య,కాటబోయిన నరసింహారావు,మహబూబ్ఖాన్,తాతినేని హరికృష్ణ,ఎండి పాషా బొంబోతుల మురళి,చామకూరి కృష్ణ,లాజర్,మాటూరి పరమేష్,బట్ట రామారావు,కోరం లక్ష్మీపతి,ఆక సతీష్,గోమాసు లక్ష్మినారాయణ,మేడిద సతీష్, ముక్కెర రాజు, మల్లెల కమలాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

- విబి -జి రామ్ -జి పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు అందించాలి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

- 18 ఏళ్లు పైబడిన బిపిఎల్ కుటుంబాల గుర్తింపు, నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి..

- అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి.

– ఏటూర్ నాగారం. నవంబర్ 04

– (సూర్యోదయి వార్త. ములుగు ప్రతినిధి)

– ఏ టూరునాగారం: వీ బి –జి రామ్ –జి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలపై ములుగు, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల ఏజెన్సీ మండలాల అధికారులతో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో (04.11.2026) సాయంత్రం 6 గంటలకు ఎటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 18 ఏళ్లు పైబడిన అర్హులైన బిపిఎల్ కుటుంబాల గుర్తింపు, నమోదు, కొత్త జాబ్ కార్డుల జారీ, మేట్స్ నియామకం, శిక్షణతో పాటు పథకం కింద చేపట్టాల్సిన గ్రామీణ అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో గుర్తించి, జాబ్ కార్డులు



లేని వారికి కొత్త జాబ్ కార్డులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ఏ కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా పారదర్శకంగా వివరాలు సేకరించాలని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలకు పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. దరఖాస్తులు, ధ్రువపత్రాల పరిశీలన, నమోదు, జాబ్ కార్డుల జారీ వంటి ప్రతి దశను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.పథకం కింద చేపట్టే పనులను గ్రామాల స్థానిక అవసరాలకు అనుగుణంగా గుర్తించి, ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. చేపట్టే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.మేట్స్‌కు అవసరమైన శిక్షణ అందించడం, వారి బాధ్యతలను స్పష్టంగా కేటాయించడం, పనుల నిర్వహణలో సాంకేతిక విభాగాలు మరియు గ్రామస్థాయి అధికారుల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల పురోగతి, క్షేత్రస్థాయి అమలు, నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని తెలిపారు.మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి అధికారి సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి వీబి –జి రామ్ జి పథకం లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని పీఓ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ములుగు, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల ఏజెన్సీ మండలాలకు చెందిన అదనపు కలెక్టర్లు (లోకల్ బాడీస్), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పరిషత్ అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు (క్లస్టర్లు), పశు వైద్యాధికారులు, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఐటీడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ట్రైబల్ వెల్ఫేర్), ఏపీఓ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..